## కమిషనరేట్‌లో ప్రత్యేక సైబర్ ఠాణా



సైబర్ ఠాణాను ప్రారంభిస్తున్న సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 2: సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు కోసం నేరుగా ఫిర్యాదు చేసేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేక సైబర్ పోలీస్‌స్టేషన్‌ను సీపీ ఎం శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు, బాధితులకు సత్వర సేవలు అందించేందుకు ఈ సైబర్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోలీస్‌స్టేషన్‌కు పర్యవేక్షణ అధికారిగా ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, 1 హెచ్‌సీ, ఏడుగురు కానిస్టేబుళ్లు ఉంటారన్నారు. వీరు బాధితులకు సత్వర సాయం అందించేందుకు సైబర్ క్రైమ్ కేసుల నమోదు, దర్యాప్తు, నేరస్తులను అరెస్టు చేయనున్నట్లు వివరించారు. రూ. లక్ష నుంచి అంతకన్నా ఎక్కువ మొత్తంలో సైబర్ నేరాలకు గురైతే ఈ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. రూ. లక్ష కన్నా తక్కువగా ఉన్న సైబర్ నేరాలపై బాధితులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని సైబర్ క్రైమ్ సీపీ తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు 1930కి కాల్ చేయడం లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని వివరించారు.

**బాధిత కుటుంబానికి భద్రత చెక్కు**

కమిషనరేట్ పరిధి ఆర్మ్‌డ్ విభాగం కానిస్టేబుల్ టీ మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ రూ. 8లక్షల భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేశారు. ఈ మేరకు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ మృతుని భార్య లత, కుమారుడు సాయి చరణ్‌కు చెక్కు పంపిణీ చేశారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఏఓ అశోక్‌కుమార్, ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఐ హోంగార్డ్స్ మల్లేశం, కమిషనరేట్ పరిధి పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, సూపరింటెండెంట్ సంధ్య స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్స్, సైబర్ పీఎస్ సిబ్బంది ఉన్నారు.

## ఉగాది పురస్కారానికి ఎంపిక

రామగిరి, ఏప్రిల్ 2: బేగంపేట మాజీ సర్పంచ్, అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత, ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు కోండ్ర వెంకన్న ఉగాది పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈనెల 5న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిట్ బిట్ డాన్స్ అకాడమీ తరపున ఉగాది పురస్కారం అందుకోనున్నారు.

# కాంగ్రెస్ తెచ్చిన కరువు ఇది..

- రైతాంగాన్ని ఆదుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, నాయకులు

పెద్దపల్లి, ఏప్రిల్2: వచ్చిన కరువు కాదు ఇది... కాంగ్రెస్ తెచ్చిన కరువు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి విమర్శించారు. సాగునీరందక ఎండిన పంటలకు పరిహారం అందించాలని, ఉన్న పంటలకు నీళ్లిచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యాసంగి సీజన్‌లోనే వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది మంచి వర్షాలే కురిశాయని, ప్రాజెక్టుల్లోనూ నీటి నిల్వలు ఉన్నాయన్నారు. కేవలం నీటి నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే రైతులకు సాగు నీరు అందడం లేదన్నారు. అన్నదాత కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యతని గుర్తు చేశారు. నీళ్లులేక ఎండిన పంటలతో పాటు, అకాల వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.25 వేల పరిహారం అందించి రైతుకు భరోసాగా నిలువాలని కోరారు. ధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరక్లు కలెక్టర్‌కు రైతుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు బండారి స్రవంతీశ్రీనివాస్, నూనేటి సంపత్, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఉప్పు రాజ్‌కుమార్, దాసరి ఉష, మార్కు లక్ష్మణ్, వెంకట్‌రెడ్డి, సలేంద్ర రాములు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రేపు సమావేశం

జూలపల్లి, ఏప్రిల్ 2: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో పద్మజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతి నిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లి, ఏప్రిల్ 2: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడానికి, మెరుగైన విద్య అందించడానికి అమ్మ ఆదర్శ కమిటీలు పని చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులపై మహిళా సంఘాలు, సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పాఠశాలల నిర్వహణలో ఇకపై అమ్మ ఆదర్శ కమిటీలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, స్థానిక మహిళా సంఘం సభ్యులతో కలిసి అమ్మ ఆదర్శ కమిటీలు రూపొందించామని తెలిపారు. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్‌తో కమిటీలు ప్రత్యేక బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా టాయిలెట్లు, తాగు నీటి సరఫరా, తరగతి గది మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల వద్ద రూ. 25 వేలు అందుబాటులో ఉంటాయని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా పాఠశాల కోసం ఖర్చు చేయవచ్చని, 25 వేల నుంచి రూ. లక్ష వరకు పనులను స్థానిక ఎంపీడీవో, లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని వివరించారు. సమావేశంలో డీఈవో డీ. మాధవి, డీపీవో ఆశలత, డీఆర్‌డీవో రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తరతరాలుగా ఎంపీ సీటు వారికేనా...?



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 2: తరతరాలుగా పెద్దపల్లి ఎంపీ సీటును మాలలకే కట్టబెడుతున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి కూడా తమకు తీరని ద్రోహం చేస్తున్నదని, కాంగ్రెస్ పార్టీకి మాదిగల నుంచి తిరుగుబాటు తప్పదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ మాదిగ హెచ్చరించారు. రాష్ట్రంలోని ఎస్సీల్లో 75 శాతం ఉన్న మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకపోగా, పెద్దపల్లి ఎంపీ టికెట్‌ను మళ్లీ గడ్డం కుటుంబానికే ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. మంగళవారం గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా మాలల చేతుల్లో బంధీ అయ్యాడనీ, కాంగ్రెస్ పార్టీలో మాదిగలను అనాదిగా అణచివేతకు గురి చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ పాలనను ప్రోత్సహిస్తున్నారని ఆరో పించారు. పెద్దపల్లి సీటు గడ్డం వెంకటస్వామి వారసుడు వంశీకి కేటాయించారన్నారు. నాగర్ కర్నూలు సీటు బట్టి విక్రమార్క సోదరుడు మల్లు రవికి కేటాయించారని, వరంగల్ స్థానాన్ని కడియం శ్రీహరి కూతురు కావ్యకు కేటాయించారన్నారు. ఒక కుటుంబానికి ఇప్పటికే రెండు ఎమ్మెల్యే పదవులు ఉన్నప్పటికీ మళ్లీ అదే కుటుంబానికి ఎంపీ టికెట్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా బుద్ధి చెబుతామని, తిరుగుబాటు ఏలా ఉంటుందో చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మంథని సామిల్, మంథని చందు, మడిపల్లి దశరథం, బచ్చల రజనీకాంత్, పొట్ల రమేశ్, కాసిపేట రాజయ్య పాల్గొన్నారు.

## బొంపల్లిలో అనుమానాస్పద స్థితిలో గొర్రెల కాపరి మృతి

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్2: మండలంలోని బొంపల్లికి చెందిన గొర్రెల కాపరి దాడి శ్రీనివాస్(43) మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సోమవారం రాత్రి ఆరుబయట ఇంటి ముందు మంచంపై పడుకున్న శ్రీనివాస్ యాదవ్ తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో ఇంటి ముందు మంచంపై నుంచి కిందపడి పోయి కనిపించగాగమనించిన కుటుంబ సభ్యులు అసలు ఏం జరిగిందో తెలుసుకోకుండానే పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. శ్రీనివాస్‌కు భార్య సుజాత, ఇద్దరు కొడుకులున్నారు. శ్రీనివాస్ నిద్రమత్తులో మంచంపై నుంచి కిందపడడం మూలంగానే తలకు బలమైన గాయమై మృతి చెందాడా..? లేదా ఇంకా మరేదైనా జరిగి ఉంటుందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు.

## గంజాయి వికేత్ర అరెస్టు

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 2: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ రమేశ్ తెలిపారు. రెండో ఠాణాలో మంగళవారం వివరాలు వెల్లడించారు. మారేడుపాక చౌరస్తా వద్ద సోమవారం సాయంత్రం ఎస్ఐ సనత్ కుమార్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తారసపడటంతో సోదాలు చేసినట్లు తెలిపారు. వారి వద్ద సంచుల్లో గంజాయి లభించినట్లు తెలిపారు. రాజీవ్ నగర్‌కు చెందిన వల్లకాటి శశికిరణ్, రామగిరి మండలం పెద్దంపేటకు చెందిన రామగిరి ఈశ్వర్ ఏడాది కాలంగా గంజాయి వ్యాపారం చేస్తున్నారని,పాలకుర్తి మండలంలోని ఒక వ్యక్తి నుంచి కొనుగోలు చేసి 100 గ్రాముల గంజాయి రూ.2వేలకు విక్రయించేందుకు తీసుకవస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ లు రవీందర్, లింగమూర్తి, ఎస్సైలు వెంకటేశ్, సనత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ల

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT PEDDAPALLI**
**O.S. No. 46 OF 2013**

Between:-
M/s. Kapil Chit Funds Pvt. Ltd., Peddapalli Branch, Rep. by it's Asst. Manager M.Raghuram, S/o. Shankaraiah, R/o. Godavarikhani. ...Plaintiff

AND

MUDA SHEKAR & Others ...Defendants

To
D2. ROUTH LAXMAN, S/o. MONDAIAH, Age: 37 yrs., Occ: Security Guard, S&PC, RG-I, R/o. Q.No: T2-692, GM Colony, Godavarikhani, Dist: Peddapalli.
D3. ADEPU RAJARAM, S/o. RAMULU, Age: 57 yrs., Occ: Dill Operator, Medipally-OC., RG-I, R/o. Q.No: T2-260, Vidyanagar, Godavarikhani, Dist: Peddapalli.
D4. EDUNURI POCHAIAH, RAJAIAH, Age: 54 yrs., Occ: General Mazdoor, Medipally-OC., RG-I, R/o. Q.No: L-22, Housing Board Colony, Ramagundam, Dist: Peddapalli.
D5. DURGAMSETTY VEERASWAMY, S/o. MALLAIAH, Age: 47 yrs., Occ: Security Guard, S&PC, RG-I, R/o. Q.No: T2-312, GM Colony, Godavarikhani, Dist: Peddapalli.

**NOTICE**

Whereas the Petitioner/Plaintiff Chit Fund Company, in the above suit has instituted for recovery of money and the same is posted for your appearance in the above said Court on the 18-04-2024 by 10.30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Court //
**S.Sanjay Kumar, T.Ashok,**
Advocates, Peddapalli.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

★ I, LAVUDYA JHONNY NAYAK, S/O. LAVUDYA RAJU NAYAK (OLD NAME), R/O. H.NO. 20-83/2, RUDRANGI VILLAGE & MANDAL, RAJANNA SIRCILLA DIST. PIN: 505307 HAVE CHANGED MY NAME LAVUDYA JAGAN S/O. LAVUDYA RAJU (NEW NAME)
NTK-000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## అధునాతన సాగు పద్ధతులపై దృష్టి సారించాలి

కమాన్‌పూర్, ఏప్రిల్ 2: రైతులు అధునిక పద్ధతులతో సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి సూచించారు. రైతు నేస్తంలో భాగంగా గుండారం రైతు వేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్‌లో సాంకేతిక పద్ధతులతో సాగు విధానాలపై అవగాహన కల్పించారు.

## మేడిపల్లి సెంటర్‌లో అక్రమ కట్టడాల తొలగింపు

జ్యోతినగర్, ఏప్రిల్ 2: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని మేడిపల్లి సెంటర్ గ్రీన్‌బెల్టు ఏరియాలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను నగర పాలక కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు సిబ్బంది మంగళవారం తొలగించారు. చిరు వ్యాపారులు ప్రత్యమ్నాయంగా ఎన్టీపీసీ వారసంత ముందున్న ఖాళీ స్థలాన్ని చూపించారు. కూల్చివేత పనులను రామగుండం కమిషనర్‌తోపాటు మేయర్ అనిల్‌కుమార్, సిటీ ప్లానర్ శ్రీనివాస రావు పర్యవేక్షించారు.

## ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్2: గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులకు వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో మంగళవారం ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో పలు అంశాలపై సంబంధిత అధికారులు నివేదికలను చదివి వినిపించారు. సాగునీటి విషయంలో చివరి ఆయకట్టు రైతుల వరి పొలాలు ఎండిపోతున్నాయని, అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైస్‌ఎంపీపీ ముత్యాల రాజయ్య, అందుగులపల్లి ఎంపీటీసీ పందిళ్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏంటని బొంపల్లి, అప్పన్నపేట ఎంపీటీసీలు ఏడెల్లి శంకరయ్య, తోట నర్సమ్మ, ఎంపీడీవో గున్నాల శ్రీనివాస్‌గౌడ్, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్ పాల్గొన్నారు.

# సకాలంలోనే ధాన్యం కొనుగోలు చేయాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

మంథని, ఏప్రిల్ 2: జిల్లాలో రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందిస్తూ సకాలంలో కొనుగోళ్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. మంథనిలోని ఏఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్‌ను, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటీపీ కోసం సెల్ ఫోన్ తీసుకొని రావాలన్నారు.ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలన్నారు. కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరి చూసుకొని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆనంతరం ఆయన మంథని ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి, రేషన్ షాపులకు పంపిణీ చేయాల్సిన రైస్ నిలువలు, వాటి రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, గోదాం నిర్వాహణకు సంబంధించి మరమ్మత్తులు, జాగ్రత్తలు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఎమ్. శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హక్కులు సాధించిన టీబీజీకేఎస్‌లో చేరాలి

**యూనియన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి**



సభ్యత్వం రశీదు అందజేస్తున్న మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, ఏప్రిల్ 2: సింగరేణి కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అనేక హక్కులు సాధించిన టీబీజీకేఎస్‌లో పెద్ద ఎత్తున సభ్యులుగా చేరాలని యూనియన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికులను భాగస్వామ్యం చేయడంలో కీలకపాత్ర పోషించామన్నారు. పిడికెడు మందితో ప్రారంభమై అంచలంచెలుగా ఎదిగి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా నిలిచిన ఘన చరిత్ర కలిగిన యూనియన్‌గా తెలిపారు. సింగరేణి పరిశ్రమ విస్తరణకు, నూతన ఉద్యోగాల కల్పనకు, సింగరేణి ఆధ్వర్యంలో కొత్త బొగ్గు గనుల తవ్వకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై జరిపే పోరాటంలో కార్మికులు భాగస్వాములు కావాలన్నారు. ఇక్కడ యూనియన్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, పర్లపల్లి రవీందర్, వెంకటేశ్, జహీద్‌పాష, చెల్పూరి సతీశ్, పోలాడి శ్రీనివాసరావు, కొండ్ర అంజయ్య, చల్ల రవీందర్‌రెడ్డి, కొయ్యడ రమేశ్, మహమ్మద్ ముని, జనగామ మల్లేశ్, మహేందర్, తిరుపతి, భాస్కర్, వెంకటస్వామి ఉన్నారు.

## వైద్య కళాశాలలో ప్రొఫెసర్ల భర్తీకి ఇంటర్వ్యూలు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 2:గోదావరిఖనిలోని మెడికల్ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు చేయుటకు నేడు బుధవారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబింధు తెలిపారు. ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ డిగ్రీ పూర్తి చేసిన వారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటలకు వరకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు ఈ నెల 7 వరకు కొనసాగుతాయన్నారు. ఆసక్తి గల వారు ఒరిజనల్ సర్టిఫికెట్, అనుభవ సర్టిఫికెట్స్‌తో హజరు కావాలన్నారు. ప్రొఫెసర్ ఖాళీలు 06, అసోసియేట్ ప్రొఫెసర్లు 23, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 14, సీనియర్ రెసిడెంట్‌లు 31 చొప్పున ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఓసీపీ-2 ఉద్యోగులకు అభినందనలు

రామగిరి, ఏప్రిల్ 2 : 2023-24కు గాను నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన ఓసీపీ-2 ఉద్యోగులకు ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు ఓసీపీ-2 ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి జీఎం హాజరై మాట్లాడారు. నిర్దేశించి లక్ష్యాలను అధిగమించడంలో భాగస్వాములై ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీవో రాజేందర్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ ఎంఆర్‌సీ రెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఇంజనీరు నాగరాజు, మేనేజర్ కేవీ రామారావు, ఫిట్ సెక్రెటరీలు మనోహర్, వెంకటస్వామి, ఇతర అధికారులు ఉన్నారు.

## వడదెబ్బ నివారణకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఏప్రిల్2: జిల్లాలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణ శ్రీతో కలిసి పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లో ఇండ్ల నుంచి బయటకు రావొద్దన్నారు. క్షేత్రస్థాయిలో పని చేసే ఆశ కార్యకర్తలు, ఇతర సిబ్బంది వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, రైల్వే స్టేషన్, బస్టాప్ , మార్కెట్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలలు లేదా 108కు ఫోన్ చేసి అవసరమైన చికిత్స, మందులు పొందాలన్నారు. సమావేశంలో డీఈవో డీ మాధవి, డీపీవో ఆశాలత, డీఆర్డీవో రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

వేసవి దృష్ట్యా వైద్య, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సూచించారు. 'వాతావరణంలో మార్పు – ప్రజారోగ్యం' కార్యక్రమంలో భాగంగా 'వడదెబ్బ' నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీలో ఓఆర్ఎస్ ద్రావణం, ఐవీ ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేయాల్సినవి, చేయకూడని పనులపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కే ప్రమోద్ కుమార్, డీపీవో ఆశాలత, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## 'విజయవంతం చేయండి'

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్2: ఈనెల 5న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని మాల సంఘం నాయకులు కోరారు. మండల కేంద్రంలో మంగళవారం కరపత్రాలు విడుదల చేశారు. కేంద్రం రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పడాన్ని మాల మహానాడు జిల్లా కన్వీనర్ మాదాసి సతీశ్ ఖండించారు. యాత్రకు బహుజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ మాల సంఘం నాయకులు కాసర్ల సాంబశివరావు, గీస రాజయ్య, మాదాసి రాంచంద్రం, చీదురు నరేందర్, శ్రీనివాస్ ఉన్నారు.

## జీడీకే ఓసీపీ-5 కార్మికులకు అభినందనలు

గోదావరిఖని, ఏప్రిల్ 2: 2023-24కు నిర్దేశించిన ఉత్పత్తి సాధించినందుకు జీడీకే ఓసీపీ-5 ఉద్యోగులను ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ అభినందించారు. ముందుగా జీఎంను ప్రాజెక్టు అధికారులు, కార్మికులు సత్కరించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సమష్టి సహకారంతో లక్ష్యాన్ని సాధించామన్నారు. ఉత్పత్తి సాధనలో కృషి చేసిన ఆరుగురికి నగదు అవార్డులు అందజేశారు. పీవో చంద్రశేఖర్, పోనుగోటి శ్రీనివాస్, డీజీఎం రామస్వామి, ఇంజినీర్ ఎన్‌వీ రావు, మేనేజర్ అనిల్ గబాలె, ఏఐటీయూసీ కార్యదర్శి ఆరెల్లి పోచం, మదన మహేశ్ ఉన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

గోదావరిఖని, ఏప్రిల్ 2: సింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నిర్దేశించిన 70.2 మీటర్ల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా ఏఐటీయూసీ పక్షాన కార్మికులు, ఉద్యోగులకు ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోచం, రంగు శ్రీనివాస్ అభినందనలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి సాధించినందున ప్రోత్సాహక బహుమతులు, స్వీట్ బాక్సులు ఇవ్వాలన్నారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యాజమాన్యంతో మాట్లాడి నోటిఫికేషన్ జారీ చేయించామని చెప్పారు. సమావేశంలో నాయకులు బోయిన స్వామి, రాజబాబు, ఉప్పులేటి తిరుపతి, దాసరి అనిల్, దేవయ్య, సదా మల్లేశ్, బండారి శ్రీనివాస్, మల్లయ్య, రామస్వామి, సూర్య, మైసయ్య, మేకల గట్టయ్య, సమ్మయ్య, ఉదయ్, రవి, దేవేందర్ రెడ్డి, వేముల అశోక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌లో దూకి యువకుడి ఆత్మహత్య

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 2: ఎల్కలపల్లి గేట్‌కు చెందిన ములుకుంట్ల అరుణ్(23) మంగళవారం స్థానిక ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న అరుణ్ మధ్యాహ్నం వేళ ఇంటి నుంచి బయటకు వెళ్లి రిజర్వాయర్‌లో దూకినట్లు తెలిసింది. ఎస్ఐ ఉదయ్‌కిరణ్ మృతదేహాన్ని పరిశీలించి కేసు విచారణ చేపట్టారు.

## సర్వాయి పాపన్నకు నివాళి



నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు

రామగిరి, ఏప్రిల్ 2: బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కల్వచర్ల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాపన్న ఆశయ సాధనకు గౌడ కులస్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఎంపీపీ ఆరెల్లి దేవక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లెర్ల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి మల్లయ్య, మల్యాల మోహన్, మాజీ ఎంపీటీసీ కొలిపాక సత్తయ్య, స్వరూప, రవి, అనిల్ తదితరులున్నారు.

## యువతి పెళ్లికి 'వీహెచ్‌ఆర్' చేయూత

కోల్‌సిటీ, ఏప్రిల్ 2: పేదింటి యువతి పెళ్లికి వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు చేయూతనందించారు. రామగుండం నగర పాలక సంస్థ 13వ డివిజన్ విఠల్‌నగర్‌కు చెందిన రొడ్డ దివ్యకు వివాహం నిశ్చయమైంది. ఆమె తండ్రి గతంలో మరణించగా, తల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పని చేస్తున్నది. కుమార్తె వివా హానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నది. విషయం తెలుసుకున్న ఎన్నారై, వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వ్యాల్ల హరీశ్ రెడ్డి సూచన మేరకు రామగుండం టీం సభ్యులు మంగళవారం విఠల్ నగర్‌లోని అమ్మాయి ఇంటికెళ్లి తమవంతుగా క్వింటాల్ బియ్యం అందజేశారు. ఆ కుటుంబంకు ఫౌండేషన్ సహకారం ఉంటుందని అమ్మాయి తల్లికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## గోవుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

మంథని, ఏప్రిల్ 2: మంథని పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గోమాతల రక్షణ కోసం చర్యలు తీసు కోవాలని మంథని ఎస్ఐ వెంకటకృష్ణకు మంత్రపురి గౌతమే శ్వర గోశాల చైర్మన్ స్రవంతి విద్యాసాగర్ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. గోమాత రక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.